# ముఖ్య పాత్రలు

| | |
|---|---|
| అబ్దుల్ రజాక్ | గోల్కొండ సైన్యాధిపతి |
| అబ్దుల్ హసన్ | |
| కుతుబ్‌షా తానీషా | సుల్తాను |
| అక్కన్న, మాదన్న | ప్రధానామాత్యులు |
| ఫని | సేనాని |
| ఔరంగజేబ్ | మొగలాయి రాకుమారుడు |
| షుజాజుద్దీన్ | మొగల్ సేనాని |

అబ్దుల్ రజాక్! ...అబ్దుల్ రజాక్! . . . అబ్దుల్ రజాక్!... ఏమి టా ప్రతిధ్వనులు! గోల్కొండ కోటలోని ప్రతి అణువూ అబ్దుల్ రజాక్ పేరు జపిస్తూ ఉంది. అతడి పేరు నిరంతరం ఆ కోటలో ప్రతిధ్వనిస్తూ ఉంది. అబ్దుల్ రజాక్!...గోల్కొండ సైన్యాధిపతి! అది 17 వ శతాబ్దం. అబ్దుల్ హసన్ కుతుబ్‌షా తానీషా గోల్కొండను పాలిస్తున్నాడు. పాలన అమాత్యశేఖరులైన అక్కన్న మాదన్నలకు వదిలి, దేశరక్షణ భారాన్ని సర్వసేనాని అయిన అబ్దుల్ రజాక్‌పై మోపి, తను విలాసాల్లో మునిగి తేలుతూ కులాసాగా జీవితం గడపసాగాడు. అబ్దుల్ రజాక్ అసమాన వీరుడు. అకుంఠిత దేశభక్తుడు. గోల్కొండ అతడి ప్రాణం; అతడి సర్వం. అందుకే గోల్కొండ సుల్తాను అబ్దుల్ హసన్ కుతుబ్‌షా తానీషాకు అతడంటే . . .

అబ్దుల్ రజాక్! ఏదీ, ఒక్కసారి హృదయాలింగనం చెయ్యనీ. నీ అసమాన భుజపరాక్రమంతో ఇంతకాలం గోల్కొండను పరిరక్షిస్తూ వచ్చావు. నువ్వు మాకూ, గోల్కొండకూ గర్వకారణం. ప్రతి ఒక్క సైనికుడికీ నువ్వొక ఆదర్శమూర్తివి. అక్కన్న మాదన్నలు మాకు రెండు నేత్రాలు. నువ్వు మాకు రెండు భుజాలు . . . అబ్దుల్ రజాక్ జిందాబాద్!

అ. ర: క్షమించండి, ప్రభూ. గోల్కొండ జిందాబాద్ అనండి. గోల్కొండ జిందాబాద్! గోల్కొండా జిందాబాద్...గోల్కొండా జిందాబాద్. . .

* * *

( అబ్దుల్ రజాక్ ఇల్లు. . . అర్ధరాత్రి)

ఖదేరావ్: సాహెబ్ ఖబర్. . .

అ. ర: కౌన్! ఖదేరావ్! క్యా హై జీ?

ఖ: మిమ్మల్ని వెంటనే రమ్మని అక్కన్న మంత్రులు తెలుపమన్నారు.

అ. ర: ఇదిగో, ఇప్పుడే వస్తున్నాను. . .

బీబీ: ఈ వేళప్పుడు వేళాపాళా లేదా?

అ. ర: కొలువు అంటేనే అంత. బాధ్యత అటువంటిది. సేనాపతి అంటే కేవలం గుర్రంపై ఖడ్గం చలాయిస్తూ, సమరభూమిలో నెత్తురు పులుముకొని తిరగటంకాదు. రక్తప్రవాహాల్లో మునిగి తేలటం కాదు. ప్రతి క్షణం దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ, శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లకుండా అప్రమత్తులై ఉండాలి. అమాత్యులు అర్ధరాత్రి పిలువనంపారంటే ఏదో అత్యవసర కార్యమై ఉంటుంది. నువ్వు వంటగది సర్ది పడుకో, త్వరగానే వచ్చేస్తాను. . . పద, ఖదేరావ్, మంత్రులు వేచి ఉంటారు. . .

* * *

( గోల్కొండకోట—మంత్రుల కార్యాలయం)

అ. ర: మంత్రివర్యులకు సలాములు . . .

అక్క: రండి, రజాక్‌జీ, సలాం. వచ్చారా, మీ కొరకే నిరీక్షిస్తున్నాం...

ఫ: సేనాపతికి సలాం, సబ్‌కో సలాం. . .

అ. ర: ఏం, అబ్బుల్ హసన్‌గారు ఏతెంచాడు, ఏమయ్యగారూ. ఇక కార్యాలోచనకు సిద్ధపడదాం. . .

మాదన్న: ఔరంగజేబ్ వస్తున్నాడు, సేనాపతీ మన గోల్కొండపై ఏదో ఒక మిషపై

దండెత్తుకోవాలని దక్షిణపు ప్రతినిధి అయిన మొగలాయి రాకుమారుడు ఔరంగజేబ్ తలచాడు . . .

అక్కన్న: తలచటమేగాదు, ముట్టడి కోసం సర్వసన్నాహాలూ గావిస్తున్నాడని వేగులవారు వార్త తెచ్చారు.

అ.ర: కారణం లేకుండానే తగవుకు కాలు దువ్వుతున్నాడన్న మాట. ( నవ్వి ) గొర్రెపిల్ల, తోడేలు కథ నిజం చెయ్యదలిచాడేమో, అక్కన్నగారూ.

మాదన్న: అవును, సేనాపతీ, అందుకే కర్తవ్యాన్ని ఆలోచించటానికే మిమ్మల్ని సమావేశపరిచాము.

అ. ర: ( ఆవేశంతో) ఇంకా ఆలోచించే దేముంది, అమాత్యవర్యా! అనికి తలపడి బుద్ధిచెప్పటమే కర్తవ్యం. యుద్ధాన్ని ప్రకటించి సేనలను తరలించుదాం.

అక్కన్న: ఆవేశం అనర్థకం, రజాక్, సహనం సర్వదా శ్రేయస్కరం. మనం యుద్ధానికి సిద్ధంగాలేం. సేనలను కూర్చుకోవాలి, ఆయుధాల్ని, ఆహారసామగ్రిని సమకూర్చుకోవాలి. . .

ఫని: ఆలోగా శత్రువులు కోట ముట్టడిస్తారు. అప్పుడు విచారించి ప్రయోజనం లేదు, మంత్రివర్యా.

మాదన్న: అది జరగకుండా ఔరంగజేబ్ దృష్టి మరో పక్కకు మళ్ళించాలి...

అక్కన్న: ఎక్కడలేని యోచన, బుద్ధిబలంలో బృహస్పతి తరవాత తనురే... ఔరంగజేబు దృష్టి మరో పక్కకు మళ్ళించటమే జరిగితే, మనం శత్రువుల్ని ఎదుర్కోటానికి కావలిసిన మందీ మార్బలాన్ని, మందుగుండును, ఆహారసామగ్రిని సమకూర్చుకోటానికి కాలం కలిసివస్తుంది. కాని ఔరంగజేబు అంటేనే కుటిలదృష్టి...అటువంటి వాడి దృష్టి మార్చటం అంటే. . .

మాదన్న: రాయబారాలతో కాలయాపన చేద్దాం. ఔరంగజేబ్ సముఖానికి ఎడతెరిపి లేకుండా రాయబారులను పంపి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం...

ఫని: మన సుల్తానుకు తెలియపరచటం మంచిదేమో.. .

అక్కన్న: మా ప్రభువు, ఎల్లప్పుడూ వారి మాటా ఒకటే, ఫనీ. రాణి బాగ్యమతి వియోగాన్ని మరిచిపోటానికి నృత్యగానాలతో, విలాసాలతో జీవితాన్ని ఆనందంగా గడిపే వారి ఆనందానికి అంతరాయం కలిగించట మెందుకు? వారికి ముందుగానే విన్నవించాం. మంచిదని తోచిన విధంగా జరిపించమన్నారు. రజాక్, కాలయాపన ఎందుకు? ఇప్పుడే రాయబారిని నిర్ణయించుకుందాం . . .

ఫని: మన సేనాపతులనే రాయబారులుగా పంపితే కార్యం సానుకూలపడవచ్చేమో...

అక్కన్న: లేదు, ఫనీఖాన్‌జీ. ఈ రాజకీయ చదరంగంలో వేసిరాజు అనటంగాదు కావలిసింది, తేసి ఆటకట్టు అనాలి. అందుకు సమర్థుడు అబ్దుల్ రజాక్‌జీ ఒక్కడే. ఆ సమయం కోసం వేచి ఉందాం. ఈలోగా ఊరూ పేరూ లేని మనుషుల్ని పంపి రాయబారం నడుపుదాం. రాకుమారుడైన ఔరంగజేబ్‌కు పొద్దు గడిచేలా చేదాం . . .

( విరామ సంగీతం)

( అహమ్మదాబాద్ కోట—ఔరంగజేబ్ మందిరం . . .)


ఔరం: అల్లా ఇల్లా, నా సమయం అంతా ఈ గోల్కొండ రాయబారులతోనే సరిపోతుంది. చూడబోతే ఇదంతా అక్కన్న మాదన్న మంత్రుల కుట్రలాగుంది. చివరికి సర్వసైన్యాధిపతినే రాయబార మంపారు. . . ఖాబీ. అబ్దుల్ రజాక్‌జీ, మీ రాయబారంలో మరేమైనా ప్రత్యేకత ఉందా, లేదా, పాత పాటేనా! ( గర్వంగా నవ్వుతాడు)

అ. ర: రాజనీతి నేర్పాలని మొగల్ రాకుమారులకు మనవి చేస్తున్నాను ...

ఔరం: అల్లా ఇల్లా . . . మాకు నీతి బోధించటాని కేతెంచారన్నమాట! మీ ధైర్యాన్ని మెచ్చుకుని క్షమిస్తున్నాం. అబ్దుల్ రజాక్‌జీ, రాజనీతి అంటున్నారు, రాజ్యాన్నిబట్టి మా నీతి మారుతుంటుందని తెలుసుకోండి. మీకికి మొండి రాజకీయాలతో జీవించగలవా రెవరూ లేరు. ఈ దెబ్బతో సుఖంగా మనగలిగినవారూ లేరు. చచ్చిన తరవాత చిరంజీవు లవుతా రన్నది వేరు విషయం . . .

అ.ర. మరణా, బతికినా స్వాతంత్ర్యమే మా వాంఛితం, ఆలంగీర్‌జీ. బ్రతికిఉన్నంత వరకూ గోల్కొండ స్వాతంత్ర్యం కోసమే పోరాడుతాం. చచ్చినా మా ప్రజల గుండెల్లో చిరంజీవులమై నిలచి పోరాటాన్ని కొనసాగిస్తాం. విజయాన్ని సాధిస్తాం.

ఔరం: ( [illegible] ప్రకటిస్తూ [illegible] అందుకే మాకు [illegible] ఆగకుండా వేయ [illegible] గా )




-శ్రీ రామచంద్

మా మాటగా మీ సుల్తానుకు చెప్పండి. తల వంచి సామంతుడౌతాడో, తల ఎత్తుకుని నిలిచి తలే తీయించుకుంటాడో త్వరగా నిర్ణయించుకోమనండి. ఔరంగజేబ్ పట్టిన పట్టు విడడు. తన కెదురు నిలిచిన వారిని ఎన్నడూ క్షమించలేడు. మా కోపం ఉగ్రరూపం దాల్చకముందే, మీ సుల్తానును వచ్చి క్షమాభిక్ష కోరుకోమనండి.

అ. ర: ( హేళనగా ) ఆ మాట మొగల్ రాకుమారులే స్వయంగా వచ్చి. . .

ఔరంగ: ( కోపంగా ) ఖామోష్, అబ్దుల్ రజాక్. . . హూఁ. . . ఎంత పొగరు! ( తగ్గి ) రాయబారిగా వచ్చి బ్రతికిపోయావు!

అ. ర: రాయబారిని కాబట్టే తమరి కబురుకు కేవలం మాటలతో జవాబిచ్చాను.

ఔరంగ: లేకపోతే. . .

అ. ర: ఈ పాటికి తమ మందిరం రణరంగంగా మారి ఉండేది!

ఔరంగ: ( ఆవేశంతో ) ఈ అవమానాన్ని సహించలేం. . . ఎవరక్కడ?

అ. ర: ( వ్యంగ్యంగా ) దోవ చూపించటానికా సేవకుని పిలుస్తున్నారు! తమ కా శ్రమ వద్దు. మాకు వచ్చిన దోవ బాగా తెలుసు. కాని ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకోండి. దోవ తప్పి గోల్కొండ హద్దుల్లో మాత్రం కాలు పెట్టకండి. . .

ఔరంగ: హద్దులు మీరి పేలకు, రజాక్. మేము బయలుదేరడమే జరిగితే, దోవ తప్పడమనేది ఉండదు. గోల్కొండ తల దించక తప్పదు.

అ. ర: తప్పుడు అభిప్రాయంతో ఉన్నారు కాబోలు అలంగీర్జీ. ఈ అబ్దుల్ రజాక్ లారీ కంఠంలో ప్రాణం ఉండగా, మీరే కాదు, సర్వ ప్రపంచం ఒక్కటై దండెత్తి వచ్చినా గోల్కొండ తల దించదు, తల వంచదు. . .

ఔరంగ: హహహ. . . తల వంచదు! తల వంచదేం? హ్హాహ్హాహ్హా. . . తల దించుకుని వెళ్ళు, రజాక్. లేదా తల గుమ్మానికి కొట్టుకుంటుంది. . .

అ. ర: తల కొట్టుకునే గుమ్మం అయితే పడగొట్టి తీసిపారవేయగల ప్రతాపం మాకుంది, అలంగీర్జీ. . . ( ఒక్క వేటుతో గుమ్మాన్ని పడగొట్టి ) చూశారుగా, ఒక్క వేటుతో ఎక్కడి ముక్కలే అయింది. ఇది సహజం మా వంతు. ( నవ్వి ) ఈ అబ్దుల్ రజాక్ తన సుల్తానుకు తప్ప మరెవ్వరికీ తల వంచడు. జాగ్రత్త ఉంచుకోండి. అకారణ ద్వేషంతో, అర్థంలేని వైషమ్యాలతో సాధువైన గోల్కొండను రెచ్చగొట్టుతున్నారు. అది మీ పాలిటి బెబ్బులే అవుతుంది. కొదమసింగమై కదనరంగంలో విజయవిహారం చేస్తుంది. ఒక్కొక్క గోల్కొండ సైనికుడు పదివేల వీరులకు పెట్టు. మిన్ను విరిగి మీద పడినా, మేను నేలమీదికి ఒరిగేంత వరకూ కత్తి దించడు. ఎదురైన పగవాడి ఎద చీల్చిగాని వదలడు. ఆలోచించుకోండి. వస్తాను. . .

( నిష్క్రమిస్తాడు )

ఔరంగ: ( తేరుకొని ) ఘజాజుద్దీన్!

ఘజా: ( ప్రవేశిస్తూనే ) జీ, హుజూర్. . .

ఔరంగ: ( నిట్టూర్చి ) సింహం తప్పించుకుపోయింది, ఘజాజుద్దీన్. . .

ఘజా: వేటగాళ్లను వెంట తరమమంటారా, హుజూర్! జాడలు తీసి, పట్టి బంధిస్తారు; అల్లాహూ అక్బర్ అంటూ బిస్మిల్లా చేస్తారు.

ఔరంగ: అల్లాలా ఇల్లా. . . నై నై. . . వద్దు. సింహాన్ని దాని గూడు చేరుకోనీ. మనకు కావలసింది దాని గుహ. . . ఘజాజుద్దీన్. . .

ఘజా: జీ, హుజూర్. . .

ఔరంగ: దొమ్మరాటతో జీవించే పసంద్ కా బచ్చా గోల్కొండ సుల్తానుకు మన వెంటనే తుది హెచ్చరిక పంపించు. చేతులు కట్టుకొని వచ్చి క్షమాభిక్ష కోరుతాడో, లేదా, గోల్కొండను నేలమట్టం చెయ్యమంటాడో తననే స్వయంగా వచ్చి చెప్పుకోమను. హూఁ గానా బజానాతో, ఖానా పీనాతో, మజామజా చేసే ఆ వ్యభిచారిని సుల్తానని పిలవటానికి మాకే బేషరమ్‌గా ఉంది.

( విరామ సంగీతం )

( గోల్కొండ అంతఃపురం పట్టుపరదాలమాటున తానీషా, ఒడిలో నీలి మట్టూ పడతులు... నేపథ్యంలో పడతుల నవ్వులు... సితార్ వాయిద్యం )

తానీషా: నీలీ, మరొక్కమాటు పాత్ర నిండుగా కైసార్ సారాయం నింపు. దానిలో నీ వలపుల్ని ఒలికించి, ముద్దుల్ని కురిపించి మా పెదవులకు అందించు. . .

నీలి: క్షమించండి, ప్రభూ, ఇప్పటికే కైపు. . .

తానీ: నాసాలానికి అంటిందంటావా! కైసార్ సారాయం తోడు, నీ అధరామృతం ఎంత గ్రోలినా తనివితీరదు. కైపు ఎక్కకపోగా దప్పిక అధికమవుతుంది.

నీలి: ఈ చేదు పానీయం పైనా ఆశ!. . .

తానీ: ఆ చేదులో ఎంత తీపి ఉందనుకున్నావ్! చేవచచ్చినవాళ్ళ కేం తెలుస్తుంది జవ్వనుల పొందు, ద్రాక్షరసం విందు అన్నారు. అది తెలుసుకున్నాం గనుకే మనల్ని అంతా తానీషా అన్నారు. . . ( నవ్వు ) . . .

( నేపథ్యంలో కిలకిలలు )

తానీ: రోసీ, నీ బుగ్గలు రోజాలుగా ఎందుకున్నాయ్. . . ( కిలకిలలు ) సితారా, నువ్వు నిజంగా ఆస్మాన్ కా తారావి: నా కోసమే కిందికి దిగివచ్చి నేలమీది చుక్కవయ్యావు. . . వహ్వా. .. వహ్వా. .. నీ అందాన్ని త్రాగాలని, కాదు కాదు జుర్రా లనిపిస్తున్నది. మందార్, నీ పెదవులిప్పుడే పండాయా! ఎందుకు వెనక్కి తగ్గుతావ్! కాటేస్తానవా, కందిపోతాయనా! హు ఏమైనా వదలను. . . ( కిలకిలలు )

దాసీ: హుజూర్!. . .

తానీ: ఎవ రది? రసభంగం చెయ్యవద్దు. జావ్ జావ్. . . ( కిలకిలలు )

దాసీ: క్షమించండి,హుజూర్. ఔరంగజేబ్ రాకుమారుడు. . .

తానీ: ( కోపంతో ) క్యా హువా ఔరంగజేబ్ కా ఘోడాకో! ఈ సైతాన్ కా బచ్చా ఒకడు నా ప్రాణానికి! మనం మధుపానం చేస్తుంటే, వీడు రక్తపానంతో దాహం తీర్చుకుంటున్నాడు. మనం వెన్నెల్లాంటి కన్నెపిల్లలతో హాయిగా ఆడుకుంటూంటే, వాడు మనుష్యుల తలకాయలతో గోలీకాయ లాడు కుంటున్నాడు. పో పో, మంత్రివర్యుల దగ్గిరికి పో. ఆ వ్యవహారాలన్నీ వారివి...

దాసీ: మాఫ్ కీజాయే, హుజూర్. అమాత్యశేఖరులు అత్యవసర కార్యంపై బీజపూర్ వెళ్లారు. . .

తానీ: అయితే వారు వచ్చేంతవరకూ వేచి ఉండు. మాకు తీరిక లేదు. . .

దాసీ: జవాబు జరూరట, హుజూర్. ఇది తుది హె. . . చ్చ. . . రి. . . క. . . ట. . .

తానీ: ( కోపంతో ) ఖామోష్! ఏమన్నావ్? తుది హెచ్చరికా! మాకా! ఔరంగజేబ్ నుంచా! ఎంత తలపొగరు! తలమీద తురాయి పెట్టుకోగానే తనొక మొనగాడయ్యాడా! మాకా తుది హెచ్చరిక! హ్హాహ్హాహ్హా. . . ఆ వచ్చినదాన్ని తెచ్చిన వాళ్లచేతనే తిప్పి పంపించు. . . అదే మా తుది హెచ్చరికని తెలియపరుచు. . . జాన్. . . వీడూ వీడి అధికారం! సైతాన్ కా బచ్చా! ( వికటంగా నవ్వుతాడు )

• • •

( ఔరంగజేబ్ శిబిరం )

ఔరంగ: ( కోపంగా ) ఫుజాజుద్దీన్!

ఫుజా: జీ, హుజూర్. . .

ఔరంగ: విన్నావా ఆ తాగుబోతు పేలాపన! మనం పంపిన హెచ్చరికే మనకు తుది హెచ్చరికట! వీ డెంత! వీడి కోట ఎంత! కోడిగుడ్డంత లేదు, ఆ గోల్కొండ పై కెక్కి తెగ కూస్తున్నాడు. గద్దలున్నాయని మరిచిపోయాడు. . . హ్హాహ్హాహ్హా. . .

కుబ్లక్: ( ప్రవేశిస్తూ ) సలాం, జహాపనా. . .

ఔరంగ: క్యాహై ఖబర్ కుబ్లక్‌ఖాన్. . .

కుబ్లక్: హుజూర్, గోల్కొండ రహస్యం వెల్లడి అయింది. బీజపూర్, గోల్కొండల మధ్య రహస్య సందేశాలు నడుస్తున్నాయి. దారిలో ఉచ్చులు పన్ని వారి దూతల్ని మన వేగులు పట్టుకున్నారు.

ఔరంగ: ( సాలోచనగా ) అచ్ఛా! అర్థమైంది అక్కన్న, మాదన్నల మేధాసంపద! ఆ నాడు దర్బారులో అబ్దుల్ రజాక్ పేలాపన!. . . ఫుజాజుద్దీన్!

ఫుజా: జీ, హుజూర్!

ఔరంగ: సేనలన్నిటిని పోరుకు హుషారు చేయండి. సేనను మూడుగా విభజించి అసఫ్‌ఖాన్‌ను ఒక ఫౌజా తీసుకుని రాత్రికి రాత్రి వెళ్లి బీజపూర్—గోల్కొండ మార్గాన్ని బంద్ చేయమనండి. మనం గోల్కొండ ముట్టడి ప్రారంభిస్తే ఆ రెండింటికీ ఎటువంటి పొత్తూ ఉండగూడదు. ఎటునుంచీ సహాయం అందకూడదు.

ఫుజా: జీ, హుజూర్. . .

ఔరంగ: మా కుమారుడు కొంత ఫౌజు తీసుకొని వెళ్లి భాగ్యనగర్‌ను ముట్టడిస్తాడు. మనం స్వయంగా గోల్కొండను ముట్టడిద్దాం. అల్లాహో అక్బర్!. . .

ఫుజా: హుజూర్ కా హుకూం. . .

ఔరంగ: గోల్కొండ పొలిమేరలు చేరేంతవరకూ కాకికికూడా కబురు తెలియ గూడదు. హ్హాహ్హాహ్హా ఇక గోల్కొండ ఊదరబెట్టిన ఎలక. . .

( గోల్కొండ కోట—మహామంత్రుల కార్యాలయం )

మాదన్న: బంటును జరుపుతున్నారు అన్నయ్యగారు. అవతల రథముంది. . .

అక్కన్న: మన ఏనుగు కాపుంది, తమ్ముయ్యగారూ. . .

మాదన్న: కాని అటునుంచి మంత్రి వీక్షిస్తున్నాడు. . .

అక్కన్న: అందుకే మన అశ్వాన్ని వేస్తున్నాను. ఈ అశ్వమే చిత్రమైన గతితో ఎదటి బలాన్ని చిత్తు చేస్తుంది.

మాదన్న: అబ్దుల్ రజాక్ అంతటివాడే. . .

( కోట వెలుపల. . . ఫిరంగి మ్రోతలు )

అ. ర: హిందూ—ముస్లిం భాయీయో, మతం కోసం పవిత్ర యుద్ధం అంటూ మతోన్మాది ఔరంగజేబ్ మన స్వాతంత్ర్యాన్ని అరికట్టటానికి దండెత్తి వచ్చాడు. మతభేదాన్ని మరిచి, మనసుల్ని కలిపి, అందరూ ఒకటై దేశం కోసం పోరాడండి. విజయమో, వీరస్వర్గమో...అదే మన లక్ష్యం. ఇది దేశం కోసం పవిత్ర యుద్ధం. గోల్కొండా జిందాబాద్. గోల్కొండా జిందాబాద్. ఫనీఖాన్, తోపులకు నిప్పంటించు. . .

( ఫిరంగి మ్రోతలు. . . కత్తుల ఘనఘనలు. . .

అశ్వాల పకిలింపులు. . . కోలాహలం. )

ఔరంగ: అల్లా! అల్లా! సుభానల్లా! ఈ అబ్దుల్ రజాక్ మనిషా, సైతానా! యుద్ధరంగంలో ఎక్కడ చూచినా వీడే! ఎటు చూచినా వీడే! ఒక్కడే ఎందరో అయి, అన్నిటా తానై, గుర్రాన్ని చిత్రంగా నడుపుతూ వేటుకు వేయి పుర్రెల్ని నరుకుతున్నాడు. జిన్ కా బచ్చా! వీడిని చూడగానే నా సేన కలవరపడుతున్నది. సిపాయియో, మతం కోసం పవిత్ర పోరాటం. బెదిరి పోకుండా, అల్లాహో అక్బర్ అంటూ ఆ జిన్ కా బచ్చాను బిస్మిల్లా చెయ్యండి.

ఔరంగ. సైనికులు: అల్లాహో అక్బర్! జిన్ కా బచ్చా! జిన్ కా బచ్చా!. . .

అ.ర: గోల్కొండా జిందాబాద్!

గో. సైనికులు: గోల్కొండా జిందాబాద్!

అ.ర: పారిపోతున్నారు పందలు. కన్నపుదొంగల్లా రాత్రికి రాత్రి వచ్చి కోట చుట్టూ మూగారు. తలుపులు తెరిచి మీద పడగానే వీపులు చూపి కాలికి బుద్ధిచెపుతున్నారు. . . గోల్కొండా జిందాబాద్!

గో. సైనికులు: గోల్కొండా జిందాబాద్! ( కోలాహలం )

అ.ర: ఆగండి, భాయీయో, ఆగండి! పారిపోయేవాళ్లను తరమడం పౌరుషం గాదు; వీరధర్మం గాదు. నిలవండి. కోటలోకి మరలి విశ్రాంతి తీసుకోండి. తులసీరామ్ దర్వాజా ఖోలో. . .

• • •

( ఔరంగజేబ్ శిబిరం )

ఔరం: సబ్ గోల్‌మాల్ హోగయా, ఫుజాజుద్దీన్. . . అల్లా లాయిల్లా, సిపిరికి వెధవలు ఇన్ని వేలమంది ఆ జిన్ కా బచ్చాకు సమాధానం చెప్పలేకపోయారు.!

ఫుజా: ఎదిరి పోరాడటం అలివిగాని పని, హుజూర్.

ఔరంగ: అయితే వెనకపాటుగా పైన బడండి! ఈ పటం చూడు. . . ఆ కొండ పక్కగా సన్నటి దోవ. . . అంతా అడివి. . . ఈ దోవనే వెళితే కోట దక్షిణ ద్వారాన్ని చేరతారు. అక్కడ పారా అంత జోరుగా ఉండదన్నారు మన వేగులు. రాత్రికి రాత్రి సేనల్ని కోట దాటించు. . .

ఫుజా: కాని, హుజూర్, పసి గట్టారో. . .

ఔరంగ: పసపసా నరికేస్తారు, అంతేగా!. . . మతం కోసం పవిత్రయుద్ధం. మతం కోసం మన సైనికులు ప్రాణాల్ని బలిదానం చెయ్యటానికైనా సిద్ధం. విజయగర్వంతో ఉన్న గోల్కొండ సైనికులు మనం అంతలో తిరిగి వస్తామనుకోరు. మజా మజా చేసుకుంటూ ఉంటారు. జావ్, జల్దీ జావ్. హ్హాహ్హాహ్హాహ్హా. . . ఇక తెలుస్తుంది ఆ జిన్ కా బచ్చాకి. . .

( కోట లోపల )

గస్తీ: పారా హుషార్!. . . పారా హుషార్!. . . ఎవ రక్కడ? కౌన్ హై ఉదర్? దోస్తాయా దుష్మన్?. . .

అ.ర: మిత్రుణ్ణి బలరామ్. . .

గస్తీ: సలాం, సేనాపతీజీ.

అ.ర: ఏలాం, సిస్తీ, జాగ్రత్త. ఏమాత్రం అనుమానం కలిగినా నాకు వెంటనే కబురు చేయి. . . అన్నట్టు, దక్షిణ ద్వారంవద్ద కాపలా ఎవరు?

( కుక్క అరుపులు )

అ.ర: ఎక్కడ కుక్క అరుపు! దక్షిణ ద్వారం వద్దే. . . శత్రువులు. . . జల్ది, బలరామ్. సిపాయి భాయియో, జల్ది. . . ఆఁ! కోటగోడను శత్రువులు ఎక్కడానికి ప్రయత్నిస్తున్నారు!. . . ఎంత మోసం! కనిపించిన తలలను కత్తిరా తుంచి వెయ్యండి. . . గోల్కొండా జిందాబాద్!

గో. సైనికులు గోల్కొండా జిందాబాద్!

( కరతాళ ధ్వనులు )

అ.ర: ఔరంగజేబ్! మోసానికి మీరు పేర మనిపించుకున్నావు! కాని, గోల్కొండ లోని ప్రతి ఒణువూ తన తనువును గోల్కొండ స్వేచ్ఛకే అంకితం చేసిందని మరిచావు. మా కుక్కకున్న నీతికూడా లేదు నీకు. మా దేశాన్ని కాపాడిన ఆ కుక్కను గౌరవించవలసిందే; సుల్తానులకు మనిషి చేసే బహుమానం ఇప్పించవలసిందే. . .

( స్త్రీల కిలకిలలు )

తానీషా: జై గ్రామసింహంగారికీ జై. . . హ్హాహ్హాహ్హా. . . కుక్క మన రాజ్యాన్ని కాపాడిందన్న మాట! క్యారే, లోతా! లోతా: జీ, హుజూర్. . .

తానీ: అయితే ఆ గ్రామసింహంగారిని గౌరవించవలసిందే. వారి మెడలో బంగారు మువ్వల పట్టెడ కట్టండి. పట్టుపరుపులు వేసి మా పాన్పు పక్కనే కట్టి వేయండి. అది మేము తినే భోజనమే తినాలి. మేము తాగే పానీయమే తాగాలి. ఖానా ఔర్ పీనా హమారాసాత్. కైసా హై జీ, బేగం సాహెబా!. . .

( కిలకిల నవ్వులు. కుక్క, కుక్క అని గుసగుసలు )

( ఔరంగజేబ్ శిబిరం )

ఔరంగ: కుక్క! ఒక కుక్క గోల్కొండను కాపాడిందా! ( కోపంతో ) హుఁ. . . ఫుజాజుద్దీన్!!!

ఫుజా: జీ, హుజూర్. . .

ఔరంగ: అక్కడ మరో కుక్క ఉంది. అది ఈ కుక్కకంటే బహుత్ ప్రమాదకర మైంది. . . ఫుజాజుద్దీన్, ఏ జిన్ కా బచ్చా హై. . .

ఫుజా: జీ, హుజూర్. . .

ఔరంగ: కోటను కాపాడిన ఆ కుక్కకు వాళ్ళు బంగారపు పట్టీ ఇనాం ఇచ్చారట. ఆ ఏ కుక్కకు నవరత్నాల్ని బహుమానంగా ఇచ్చేసి మచ్చిక చేసుకో. కాదు, అవసరమైతే చక్రవర్తులకు చెప్పి ప్రత్యేక మన్నన తిప్పిస్తామని చెప్పు. భాగ్యనగర్‌ను ప్రత్యేక రాష్ట్రంగా విభజించి దానికి రాజప్రతినిధిగా నియమిస్తామను. . .

ఫుజా: జీ, హుజూర్. . .

ఔరంగ: ఆఁ. మరొక్క మాట. . . అది మామూలు గ్రామసింహం కాదు. జాగ్రత్త. నిసలైన సింహం. . .

( కోట లోపల మారువేషంలో ఫుజాజుద్దీన్ )

ఫుజా: అబ్దుల్ రజాక్‌జీ. . .

అ.ర: ఎవరు? ఎవ రీ అర్ధరాత్రి? ఈ చీకటిలో, ముట్టడిలో. . . ఎవరు?


ఫుజా: ( మెల్లగా ) మీ అభిమానిని. . .

అ.ర: ( శాంతంగా ) అయితే అనుమానించవలసిన విషయమే. నా అభిమానులు, శ్రేయోభిలాషులు ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితిలో ఈ దాపుకు రారు. అందువల్ల వారికంటే నాకే ముప్పని వారికి తెలుసు. ( గంభీరంగా ) ఎవరు మీరు?

ఫుజా: మేము సున్నీ మతస్థులం. మీరూ సున్నీలే. ఇద్దరిదీ ఒకే మతం.

అ.ర: మా దృష్టిలో మంచితనమే గొప్ప మతం. కానీ మీ అభిమతం మాత్రం మంచిది కాదు. మీ మత మేమిటో మాకు అర్థమైంది. గోల్కొండ రహస్యాల్ని తెలుసుకోనడానికి వచ్చిన శత్రు గూఢచారివని నాకు తెలుసు. ఇప్పుడే నీకు శిక్ష విధిస్తాను.

ఫుజా: మాఫ్ కీ జియే, రజాక్‌జీ. నన్ను శత్రువుగా తలచవద్దు. మీ మాట్ని వినకోండి. మీ మిత్రుణ్ణి, మీ మేలు కోరేవాణ్ణి. ఈ పోరులో విజయం మీదే అయినా మీది అనుకోటానికి గోల్కొండలో ఏమీ మిగిలి ఉండదు. ఔరంగజేబ్ ఏమీ మిగలనివ్వడు. కాని, మీరు అలంగీర్ పక్షాన చేరితే ఆయన మిమ్మల్ని హృదయానికి హత్తుకుని



సవారీ

ఫోటో— పి. జయరాజ్ (విరుదు-8)

గౌరవిస్తాడు. రత్న వజ్ర వైడూర్యాలిచ్చి సన్మానిస్తాడు. రాజప్రతినిధిగా నియమించి హోదా పెంచుతాడు.

అ.ర: ఖామోష్. పదవులకు, పెన్నిధులకు మోజుపడి ఆత్మవంచన చేసుకొనే నీచుడుగా డీ రజాక్. దేశస్వాతంత్ర్యాన్ని అమ్ముకునే ద్రోహి కాడు. ప్రాణం ఉండగా పగవారితో చేరటం కల్ల. ఎదిరించి పోరాడలేక వంచనకు దిగజారారన్న మాట! బంగారపు తాళపుచెవులతో కోట తలుపులు తీయించవచ్చనుకున్న మాట! మిమ్మల్ని ఈ క్షణమే వధించేవాణ్ణి. కాని మా సందేశాన్ని కుటిలుడైన ఆ ఔరంగజేబ్‌కు అందజెయ్యటం కోసం వదులుతున్నాను. పొండి, మర్యాదగా వెళ్ళండి. ఔరంగజేబ్ సుందర స్వప్నం కరిగిపోయిందని చెప్పండి.

( ఔరంగజేబ్ శిబిరం )

ఔరంగ: ఫుజాజుద్దీన్! ఏ మన్నా డా రజాక్! నా సుందర స్వప్నం కరిగిపోయిందని చెప్పమన్నాడా? కల్ల. . . కల్ల. . . మా కల ఎప్పటికీ కరిగిపోదు. నిజమై తీరుతుంది. సామ్రాజ్య విస్తరణ కొరకు ఈ ఔరంగజేబ్ రాక్షసుడే అవుతాడు. దానవుడై రక్తపానమే చేస్తాడు. ఫుజాజుద్దీన్, మతం కోసమంటూ సైనికుల్లో ఆవేశాన్ని రెచ్చగొట్టు. మందుగుండు కొలుపుటాన్ని ఎక్కించి పేల్చమను. కోట గోడల్ని బద్దలు చెయ్యమను. గోల్కొండ శ్మశానమైనాసరే, మన వశమైందని అనిపించుకోవడమే మా లక్ష్యం. . . అల్లాహో అక్బర్. . . అల్లాహో అక్బర్. . .

( ఫిరంగి మోతలు . . . సైనికుల కోలాహలం )

గో.సైని: గోల్కొండా జిందాబాద్! గోల్కొండా జిందాబాద్!. . . మతం కోసం పవిత్ర యుద్ధం. . .

అ.ర: దేశం కోసం పవిత్ర సంగ్రామం. జై గోల్కొండా. . .! గోల్కొండా జిందాబాద్. . .

( ఫిరంగుల మోత )

అ.ర: భాయీయో, మందుగుండుకు, ఫిరంగిగుళ్ళకు భయపడకండి. ప్రాణాలు బలి అయినా వెనుదిరగకండి. మీ గుండెలే అడ్డుపెట్టి శత్రువులను ఆపండి. . . గోల్కొండ జిందాబాద్. . .

గో. సైనికులు: గోల్కొండా జిందాబాద్. . .

( ఫిరంగుల మోత )

ఔ.సైనికులు: అల్లాహో అక్బర్. . . అల్లాహో అక్బర్. . .

ఖదేరావ్: అబ్దుల్ రజాక్‌జీ, అబ్దుల్ రజాక్‌జీ, మోసం! మోసం జరిగిపోయింది.

( ఆదుర్దాగా ) ఏమైంది, ఖదేరావ్!

ఫతే దర్వాజావద్ద ఉన్న మన సేనాని ఫనీఖాన్ శత్రుపక్షంతో చేరిపోయాడు

. మొగల్ సేనకు దోవ ఇచ్చి పక్కకు తప్పుకున్నాడు. . .

అ.ర: ఆ! అబ్దుల్ ఘనీఖాన్ దేశద్రోహానికి పూనుకున్నాడా! అన్నం పెట్టిన చేతినే కొట్టాడా! పుట్టినింటికే నిప్పు పెట్టాడా! నమ్మక హరామ్! భాయీయో, భయపడకండి. ఫతేదర్వాజా వైపు సేనలు తరలించండి. మొగల్ సైనికులను చీల్చి చెండాడండి! బొందిలో ప్రాణం ఉండగా, మన నేలమీద మొగలాయీలను కాలు మోపనివ్వకండి . . . జై గోల్కొండా! . . . గోల్కొండా జిందాబాద్. . .

( కత్తుల ఘనఘనలు. . .)

మొ.సైనికులు: జిన్ కా బచ్చా ఆగయా! జిన్ కా బచ్చా ఆగయా!...( కలవరం • కోలాహలం)

అ.ర: అవును, నేను జిన్ కా బచ్చానే, నా బొందిలో ప్రాణం ఉండగా గోల్కొండ మీ పరం కావటం కల్ల. గోల్కొండ వీరసైనికులారా, ఈ మోసగాళ్లకు తగిన బుద్ధి చెప్పండి. ఈ మతోన్మాదుల నులివెచ్చటి నెత్తురుతో మీ ఖడ్గదేవతకు అభిషేకం చెయ్యండి. మాతృదేశ స్వాతంత్ర్య రక్షణ మన దీక్ష. విజయమో, వీరస్వర్గమో! అదే మన లక్ష్యం...గోల్కొండా జిందాబాద్. . .

ఔరం: అల్లాహో అక్బర్! అల్లాహో అక్బర్! మొగల్ సైనికులారా, వెన్నిచ్చి పారిపోకండి. మతం కోసం పోరాడండి! నీతితో, న్యాయంతో మనకు నిమిత్తం లేదు. ఆ జిన్ కా బచ్చాను చుట్టుముట్టండి. అతడి మార్గాన్ని అరికట్టండి. ధర్మాన్ని మరిచి దేహాన్ని తూట్లుతూట్లు చెయ్యండి.

( కోలాహలం...కలవరం...శత్రుసైనికులు అబ్దుల్ రజాక్ చుట్టూ మూగారు...వెనుకపాటుగా పొడిచారు)

పాపం!

చిత్రం—మంగళగిరి జ్ఞానేశ్వర్
(హైదరాబాదు-12)



అ.ర: గోల్కొండా జిందాబాద్. . . అబ్బా! గోల్కొండ!

ఖదేరావ్: ఆ! ఆ!...మన సేనాపతి. . . అబ్దుల్ రజాక్‌జీ! శత్రువులంతా చుట్టూ కమ్మారు! అధర్మం! అన్యాయం! వెనుకపాటుగా దేహాన్ని తూట్లుతూట్లు చేస్తున్నారు. . . అయినా మనిషి తొణకటం లేదు. కత్తి దించటం లేదు. అయ్యో! అయ్యో! అబ్దుల్ రజాక్!...అబ్దుల్ రజాక్!

అ.ర: గోల్కొండా జిం. . .దా. . .బా. . .ద్!. . . ఔరంగజేబ్! కుటిలుడా!... వంచకుడా!. . . ద్రోహీ!. మోసం! నీ జీవితమే మోసం. గోల్కొండా. . . జిం. . . దా. . . బా. . . ద్! ( నేలపై ఒరిగాడు)

ఘజాజుద్దీన్: ఇంకెక్కడి గోల్కొండ! ( నిట్టూర్చి ) సింహం నేలకు ఒరిగింది. సుల్తాను పారిపోయాడు. . .

( విషాద సంగీతం )

* * *

( ఔరంగజేబ్ శిబిరం )

ఔరం: హ హ హ ... ఘజాజుద్దీన్! గోల్కొండ చివరికి మనదైందన్నమాట!...

ఘజా: ( నిట్టూర్చి) అయ్యిందనిపించుకున్నాం, హుజూర్. అంతే. మనస్సు రాయి చేసుకుని మోసంతో జయించాం. నీతిని విడనాడి సర్వ నాశనం చేశాం. చివరికి శ్మశానాన్ని మన దనిపించుకున్నాం. ఆహా... అబ్దుల్ రజాక్! ఎటువంటి వీరుడు! అల్లా పుత్రు డనిపించాడు! నేలమీదికి ఒరిగేంతవరకూ పోరాడుతూనే ఉన్నాడు. ఒకటా, రెండా...డెబ్బయి. డెబ్బయి గాయాలు తగిలినా మనిషి నిలిచి పోరాడాడు. . .

ఔరం: అల్లా, సుభానల్లా ... నీ వంత మంచి పని చెయ్యలేదు, ఘజాజుద్దీన్! మా కా సింహం సజీవంగా కావాలని చెప్పాను నీకు. . .

ఘజా: అది సజీవంగా ఉంటే మనం జీవంతో మనలేం, హుజూర్! అయినా శిబిరానికి చేర్చాను. గాయాలకు చికిత్స చెయ్యమని హకీంను నియమించాను. అదిగో, ఇప్పుడిప్పుడే స్పృహ వస్తున్నది. . . దయ చెయ్యండి. . .

( సన్నగా మూలుగు. . .)

ఔరం: ( ఆప్యాయంగా) రజాక్! రజాక్! అబ్దుల్ రజాక్!. . .

అ.ర: ఎవరు? ఔరంగజేబ్! కుటిలుడా! దుర్మార్గుడా! ఎక్కడ నా కత్తి? ఏదీ నా గుర్రం!. . . నిలు, నిన్ను వదలను. . .

ఔరం: శాంతించు, రజాక్, నేను ఎంత శత్రువునైనా నీ మిత్రుణ్ణి.

అ.ర: ( వికటంగా) నమ్మమంటావా!. . . శత్రువుగా అమృతాన్ని సైతం అమృతమని తాగించలేరు. కాని స్నేహంతో గరళమయినా అమృతమని తాగించటం సులభమన్నారు. . .

ఔరం: పొరబడ్డావు, రజాక్. ఔరంగజేబ్ ఎంత మతోన్మాది అయినా, ఎంతటి నిర్దయుడైనా, వీరుణ్ణి వీరుడుగానే గౌరవిస్తాడని తెలుసుకో. నా హృదయాంతరాళంలో నీ వెన్నడో మహావీరుడుగా ఉన్నత స్థానాన్ని ఆక్రమించావు. అమూల్యమైన నీ సహాయం కోసం ఈ ఆలంగీర్ నిరంతరం కలవరిస్తున్నాడంటే నమ్ము! నువ్వు నా వాడవైననాడు, నాకీ నిఖిల ప్రపంచాన్ని జయించినంత సంతోషం కలుగుతుంది. కాదనకు. గోల్కొండ నీకే వదులుతాను. మొగలాయీ సామ్రాజ్యానికి నిన్ను సర్వ సైన్యాధిపతిని చేసి గౌరవిస్తాను. . . రజాక్!. . .

అ.ర: తుచ్ఛుడా! నీ ఆశలకు మోసపోయి నా ఆత్మను అమ్ముకుంటాననుకున్నావా! లేదు. . . లేదు. . . అది ఎన్నటికీ జరగదు. నేను గోల్కొండ సేవకుణ్ణి. నాలోని అణువణువూ గోల్కొండలో లీనమై ఉంది. గోల్కొండ జిందాబాద్. . . గోల్కొండ జిం . . . దా. . . బా. . .ద్ . . .

* * *

ఆ వీరసైనికుడు మరణించాడు. మరణించినా గోల్కొండ చరిత్రలో చిరంజీవి అయి నిలిచిపోయాడు! హిందూ—ముస్లిం లిద్దరకూ ఆదర్శమూర్తయ్యాడు. నాటికీ నేటికీ గోల్కొండలోని ప్రతి అణువూ అతడి పవిత్రనామాన్ని జపిస్తూనే ఉంది. అతడి పేరు గోల్కొండ కోటలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. . .

అబ్దుల్ రజాక్! అబ్దుల్ రజాక్. . .
అల్లాలా ఇల్లా మహమ్మద్ రసుల్లా. . .
ఓం శాంతిః శాంతిః శాంతిః ☆